BHARATH SAMACHAR DIGITAL

19, డిసెంబర్ 2025, శుక్రవారం భారత్ సమాచార్

గీతంలో రక్షణ రంగ సాంకేతికతపై జాతీయ సెమినార్



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలో సాధిస్తున్న పురోగతి జాతీయ భద్రతకు వెన్నెముక అని డీఆర్‌డీవో పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ జి. రామగురు అన్నారు. భారత వైమానిక దళం సహకారంతో హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో గురువారం ప్రారంభమైన రెండు రోజుల జాతీయ సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో విద్యాసంస్థల పాత్ర కీలకమన్నారు. స్వదేశీ క్షిపణి వ్యవస్థలు, కౌంటర్-డ్రోన్ టెక్నాలజీ, హైపర్ సోనిక్ వ్యవస్థల అభివృద్ధిలో యువ ఇంజనీర్లు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రైవేటు స్పేస్ స్టార్టప్‌ల సహకారంతో భారతదేశ రక్షణ రంగం మరింత బలోపేతం అవుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గీతం డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి, ప్రొఫెసర్ ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar